అభివృద్ధి అదుర్స్..!

కొత్త హంగులతో దూసుకుపోతున్న 'గాంధీచౌక్'

- వ్యాపారకేంద్రంగా ముందుకు అడుగులు
- వినియోగదారులతో నిత్యం రద్దీ
- ఆనందం, ఆహ్లాదాన్ని పంచుతున్న కూడలి
- అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో మారిన రూపురేఖలు

SUNDAY SPECIAL



ఖమ్మం గాంధీచౌక్ సెంటర్



వ్యాపారాలు జరిగే రోడ్డు ఇదే..

ఖమ్మంగాంధీచౌక్: గాంధీచౌక్ కేంద్రంలో వ్యాపారులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన వస్తు విక్రయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రధానంగా కిరాణం, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్ మోటార్లు, పంపుసెట్లు వంటి దుకాణాలతో పాటు బంగారం, వెండి, బట్టల దుకాణాలు, విద్యా సంస్థలు, వాణిజ్య బ్యాంకులు వంటి సౌకర్యాలు ఈ సెంటర్‌లో ఏర్పడ్డాయి. కాలక్రమంలో ఈ ప్రాంతంలో ఏర్పాటైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలో ఒక పెద్ద మార్కెట్‌గా ఎదగడంతో ఈ కేంద్రం మరింతగా అభివృద్ధి చెందింది. అభివృద్ధిపథంలో దూసుకుపోతున్న గాంధీచౌక్ సెంటర్‌కు రాష్ట్ర ప్రభుత్వం, ఖమ్మం కార్పొరేషన్ మరింతగా ప్రాధాన్యం ఇచ్చి పూర్వం ఉన్న గాంధీచౌక్ సెంటర్ సర్కిల్ రూపురేఖలను మార్చేసింది. గాంధీచౌక్ నుంచి కాల్వొడ్డు వరకు ఉన్న ప్రధాన రహదారిని కూడా అభివృద్ధి చేయడంతో పాటు పిల్లలు, పెద్దలకు ప్రయోజనం కలిగే విధంగా గాంధీపార్కును కూడా రూపుదిద్దారు.

నూతన నిర్మాణాలకు శ్రీకారం..

పూర్వం నిర్మించిన గాంధీచౌక్ సర్కిల్‌కు కొత్త అందాలు తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించడంతో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ విభాగాలు, ఖమ్మం కార్పొరేషన్ అధికారులను ఆదేశించడంతో దాని రూపురేఖలు మార్చేందుకు శ్రీకారం చుట్టారు. పూర్వం ఉన్న గాంధీ విగ్రహాన్ని, ఆ సర్కిల్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను, ఇతర నిర్మాణాలను తొలిగించి, ఆ స్థానంలో నూతన నిర్మాణాలను చేపట్టారు. రూ.62 లక్షల వ్యయంతో మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయటంతో పాటు ఫౌంటెన్లు, గార్డెన్, గ్రిల్స్, లైటింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళల్లో వ్యాపారులకు, ఈ ప్రాంతానికి వచ్చే వినియోగదారులకు ఈ సర్కిల్ లోని వాటర్ ఫౌంటెన్లు, రంగురంగుల విద్యుత్ వెలుగులు ఆనందం, ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

ప్రయోజకరంగా కూడలి..

గాంధీచౌక్ కేంద్రానికి సమీపాన రైల్వే స్టేషన్, మహిళా డిగ్రీ కళాశాలతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, దేవాలయాలు, మందిరాలు కూడా ఉన్నాయి. అంతేకాక ఖమ్మం జిల్లాతో పాటు పరిసర జిల్లాలకు హోల్‌సేల్ ధరలో సరుకులు లభించడంతో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని గాంధీచౌక్ సెంటర్ నుంచి పోస్టాఫీస్, మహిళా డిగ్రీ కళాశాల, రైల్వే స్టేషన్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, తహసీల్ కార్యాలయాలు, శ్రీ గుంటుమల్లన్న ఆలయం మీదుగా కాల్వొడ్డుకు యూడీఎఫ్ నిధులు రూ. 2.50 కోట్లతో 60 నుంచి 70 అడుగుల వెడల్పుతో సిమెంట్ కాంక్రీట్ రోడ్డును వేయించారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయి.

ఆహ్లాదం, ఆనందాన్ని పంచుతూ..

పిల్లలకు, పెద్దలకు ప్రయోజనకరంగా ఉండేలా మహాత్ముని పేరిట గాంధీపార్క్ ఏర్పాటు చేశారు. శిథిలావస్థలో ఉన్న పార్కు రూపురేఖలు మార్చి పిల్లలు ఆడుకునే విధంగా ఏర్పాటు చేయటంతో పాటు వ్యాయామం చేసుకునే విధంగా ఏర్పాట్లను చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ పార్కులో వ్యాపార కుటుంబాలు, ఈ ప్రాంత వాసులు వ్యాయామంతో పాటు కొందరు సరదాగా గడుపుతుంటారు.

పేరు ఎలా వచ్చిందంటే...

పూర్వం కాకతీయుల రెడ్డిరాజుల కాలం నుంచి ఖమ్మానికి చరిత్ర ఉంది. బ్రిటీష్ కాలం నుంచి ఖమ్మంను వ్యాపార కేంద్రంగా పేరుంది. ఖమ్మం పరిసర ప్రాంతాల్లో పండించే పంట ఉత్పత్తుల కొనుగోళ్లకు నిజాం కాలంలో అప్పటి వ్యాపార పెద్దలు ఓ బీటు బజార్‌ను ఏర్పాటు చేశారు. స్వాతంత్య్ర సంగ్రామ కాలంలో జాతిపిత మహాత్మా గాంధీ ఖమ్మం వచ్చినప్పుడు నాడు ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు బీటుబజార్‌ను మహాత్ముని పేరిట గాంధీచౌక్‌గా నామకరణం చేశారు. స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత గాంధీచౌక్ కేంద్రంగా ఖమ్మం అభివృద్ధికి బాటలు వేసుకుంది. వరంగల్ జిల్లాలో తాలూకాగా ఉన్న ఖమ్మం జిల్లా కేంద్రంగా ఏర్పాటైంది. దీంతో అభివృద్ధికి మరింత అవకాశం కలిగింది.

కూడలికి కొత్త శోభ..



గాంధీచౌక్ సెంటర్‌కు కొత్త అందాలు సంతరించుకున్నాయి. పూర్వం ఉన్న బీటుబజార్ నుంచి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ గాంధీచౌక్ సెంటర్‌గా మారి వ్యాపార కూడలికి కొత్త శోభను తీసుకొచ్చింది. వ్యాపారులకు, వినియోగదారులకు ప్రయోజనకరంగా అడ్డాగా మారింది.

– వేములపల్లి వెంకటేశ్వరరావు, వ్యాపార ప్రతినిధి, చాంబర్ ఆఫ్ కామర్స్, ఖమ్మం

అన్ని వర్గాలకు ప్రయోజనం..



అన్ని వర్గాలకు ప్రయోజనకరంగా గాంధీచౌక్ సెంటర్‌ను అభివృద్ధి పర్చారు. పూర్వం నుంచి ఉన్న గాంధీచౌక్ సెంటర్ నానాటికి రూపుదిద్దుకుంటుంది. అధ్వాన్నంగా ఉన్న రహదార్లు మరికొంత వెడల్పుతో పాటు అభివృద్ధి చెందాయి. నూతన డ్రెయిన్ల నిర్మాణంతో పలుచోట్ల ఇబ్బందులు తొలగిపోయాయి.

– అనుమోలు నాగేశ్వరరావు, వ్యాపారి, గాంధీచౌక్

అభివృద్ధిలో ప్రాధాన్యం..



ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిలో గాంధీచౌక్‌కు ప్రాధాన్యం లభించింది. మంత్రి అజయ్‌కుమార్ చొరవతో ఖమ్మం నగరంతో పాటు గాంధీచౌక్ అభివృద్ధి పథంలో ఉంది. గాంధీచౌక్‌తో పాటు యూడీఎఫ్ రోడ్డును కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశాం. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటా.

– పసుమర్తి రామ్మోహన్‌రావు, 36వ డివిజన్ కార్పొరేటర్

రూ.25వేలు ఆర్థిక సాయం



ఆర్థిక సాయమందిస్తున్న శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: ఇటీవల మండలంలోని ఏదులాపురం క్రాస్‌రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శేఖర్ కుటుంబసభ్యులకు మంజీర వైన్స్ యజమాని గుర్రాల శ్రీనివాసరెడ్డి శనివారం రూ. 25వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతికందివచ్చిన కుమారుడు మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచిన స్థితిలో ఉన్న విషయం తెలుసుకుని తన వంతుగా సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దండి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడాసామగ్రి..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ కొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ హెచ్ఎం మద్దినేని ప్రసాద్‌రావు రూ.10 వేల విలువైన బ్యాడ్మింటన్ బ్యాట్లు అందజేయగా.. గతంలో పని చేసిన పీఈటీ బొల్లోజు సాంబయ్య రూ.4 వేలు విలువైన బాల్స్, బ్యాగ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ గూటి శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు వేజెళ్ల సురేష్, సీనియర్ క్రీడాకారుడు మంకెన రమేష్‌తో పాటు రాచబండి రవి, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యాన డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న క్యాంపస్ టూ కార్పొరేట్ శిక్షణ శనివారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ ఆంటోని, వివిధ విభాగాల బాధ్యులు ఎస్.శ్రీనివాసరావు, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కేంద్ర న్యాయశాఖ మంత్రికి వినతి

ఖమ్మం మామిళ్లగూడెం: బహుజన న్యాయవాద దంపతులు మోజెస్ కృష్ణఫర్, అనురాధలపై భౌతిక దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు కోరారు. ఈమేరకు శనివారం కేంద్ర న్యాయశాఖ మంత్రి రామదాసు అతవాలేను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్లు రహమాన్, భద్రూనాయక్, పద్మాచారి, సంజీవరావు, వెంకటరమణ, అఖిల్, ఉపేంద్రనాయక్, రమ్య, శ్రీనివాస్, మస్తాన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు..

ఖమ్మం మామిళ్లగూడెం: అర్హులైన వారందరికీ దళిత బంధు పథకం వర్తింపచేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా కలెక్టర్, ఉన్నతాధికారులచే సర్వే చేయించి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు జాతీయ ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి అందించిన వారిలో రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ల మధు, కార్యదర్శి వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్, ఉపాధ్యక్షుడు హెచ్.వెంకటేశ్వర్లు, నాయకులు రంగారావు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని 33 కేవీ రామాలయం ఫీడర్ మరమ్మతులు కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని టౌన్-5 అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ఫీడరు పరిధిలోని కమాన్‌బజార్, కస్బాబజార్, వల్లాలవారి వీధి, షాదీఖానా, స్టేషన్ రోడ్, బొమ్మన సెంటర్, శాంతిలాడ్జ్, వినోద థియేటర్, పాత మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతం, ఖిలా, శుక్రవారపు పేట, బ్రాహ్మణ బజార్, చర్చి కాంపౌండ్, రామకృష్ణనగర్, సుగ్గలవారి తోట, మేదర బజార్, అమ్మభవాని దేవాలయం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

మంచి అలవాట్లతోనే ఆరోగ్యం

ఖమ్మంలీగల్: విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవడమే కాక మంచి అలవాట్లతో ముందుకు సాగితే ఆరోగ్యం సొంతమవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన శనివారం సీ.వీ.రామన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, న్యాయవాదులు ఏడునూతల శ్రీనివాసరావు, ఇమ్మడి లక్ష్మీనారాయణ, కళాశాల డైరెక్టర్ ఆళ్ల పావని, రవికుమార్, ప్రిన్సిపాల్ నర్సింహారావు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులో కేన్సర్ పరీక్షలు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని మంచికంటి భవన్‌లో శనివారం సీపీఎం టూటౌన్ కమిటీ, బీవీకే ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో ఆస్పత్రి ప్రముఖ కేన్సర్ డాక్టర్ దాములూరి రాము ఆధ్వర్యాన కేన్సర్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, కంటి, చెవి, ముక్కు, గొంతు వంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, ప్రముఖ వైద్యులు సి.భారవి, రావిళ్ళ రంజిత్, కొల్లి అనుదీప్, జి.రాజేష్, పి.సుబ్బారావు, నాయకులు వై.శ్రీనివాసరావు, సుబ్బారావు, బోడపట్ల సుదర్శన్, పి ఝాన్సీ పాల్గొన్నారు.

పరామర్శ..

తిరుమలాయపాలెం: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ శనివారం పరామర్శించి ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మోహియుద్దీన్ జయంతి

ఖమ్మంమయూరిసెంటర్: కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన కామ్రేడ్ మగ్దూం మోహియుద్దీన్ కమ్యూనిస్టులకే ఆదర్శమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో మోహియుద్దీన్ 115వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్దూం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌తో పాటు జమ్ముల జితేందర్‌రెడ్డి, షేక్ జానిమియా, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి



మాట్లాడుతున్న రాయల నాగేశ్వరరావు

నేలకొండపల్లి: యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కొరత లేకుండా చూడాలని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు సూచించారు. మండలంలోని చెరువుమాధారంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీల్లో యూరియా లభించక, దుకాణాలకు వెళ్తే కృత్రిమ కొరతలు సృష్టించి, అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే యూరియా సరఫరాను పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్‌చేశారు.లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు, కుక్కల హనుమంతరావు, సూరేపల్లి రవి, ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వేములపల్లి'కి గౌరవ డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న వెంకటేశ్వరరావు

ఖమ్మంగాంధీచౌక్: సామాజిక సేవలకు గుర్తింపుగా ఖమ్మంలోని షిర్డీసాయి ఆలయ చైర్మన్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి వేములపల్లి వెంకటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యాన శనివారం ఊటీలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు సామాజిక, సేవా కార్యకర్తలకు గౌరవ డాక్టరేట్లు అందజేశారు. ఇందులో భాగంగా వెంకటేశ్వరరావు కూడా యూనివర్సిటీ వీసీ కె.వెంకటేశ్, తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, హైకోర్టు న్యాయమూర్తి సిద్దార్దన్, కేరళ డీజీపీ వులికేసి తదితరుల చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలంతో పాటు జీ.వై.నరేష్, మన్నెం కృష్ణ, తల్లాడ రమేష్, అర్వపల్లి నిరంజన్ తదితరులు అభినందించారు.

ఉచిత పశు వైద్య శిబిరం

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో గోపాలమిత్ర ఆధ్వర్యాన శనివారం పశువులు, గొర్రెలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి టి. సంజయ్‌రెడ్డి ప్రస్తుత సీజన్‌లో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచించారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ శంకరయ్య, గోపాలమిత్రలు నరేష్, తాజ్, పాండు, నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సుల జారీ

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి వ్యాపార సముదాయానికి ట్రేడ్ లైసెన్స్ జారీ చేసేలా అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టారు. కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ఆదేశాలతో ఏర్పాటు అయిన ప్రత్యేక బృందాలు గత రెండు రోజులుగా నగరంలో వారికి కేటాయించిన ప్రాంతాల్లో పర్యటిస్తూ ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తున్నారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని అవగాహన కల్పిస్తూనే లైసెన్స్ లేని వ్యాపార సముదాయాలకు చట్ట ప్రకారం పెనాల్టీ వేస్తామని సూచిస్తున్నారు. శుక్రవారం 35 ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేయగా రూ.59,086 ఆదాయం కేఎంసీకి సమకూరింది.

సత్కారం..

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రపంచంలోని ముస్లింలందరూ మాక్కాను సందర్శించాలని ఉమ్రా యాత్ర తలపెట్టడం అభినందనీయమని పలువురు ముస్లిం ప్రముఖులు అన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వాహకుడు, సీనియర్ పాత్రికేయుడు ఎండీ జవ్వాద్‌ను శనివారం ఖమ్మంలో ఉర్దూ, తెలుగు పాత్రికేయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ భవానిసింగ్, ఎండీ షఫీ, షేక్ జానిపాషా, సయ్యద్ అంజాద్, ప్రవీణ్, వివేక్ నాగసంతోష్, విజయ్, ఇంతియాజ్, చారి తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితుల నిరసన

ఖమ్మం సహకారనగర్: భాషా పండితులు, పీఈటీలు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నగరంలో శనివారం రాత్రి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ సమన్వయ కమిటీ కన్వీనర్ రవీంద్ర, కో కన్వీనర్ చారిలు మాట్లాడుతూ.. పదోన్నతులు, బదిలీలకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారమే తమకు కూడా అవకాశం కల్పించాలన్నారు. జెడ్పీ ఆవరణతో పాటు జెడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సుచరిత, నయీంపాషా, జాన్, పీఆర్‌టీయు తెలంగాణ జిల్లాప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'కి అధిక నిధులు కేటాయించాలి

ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో శనివారం ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ కూలీలు, చిన్న సన్నకారు రైతులకు వ్యతిరేకంగా నిధులు తగ్గించడం దారుణమని పలువురు ఆరోపించారు.

– సాక్షినెట్‌వర్క్



తిరుమలాయపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఘనంగా 'నిర్మల్ హృదయ్' వార్షికోత్సవం



కరస్పాండెంట్ దంపతులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది, తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని నిర్మల్ హృదయ్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేయర్ పునుకొల్లు నీరజ, 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్యలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నిర్మల్ హృదయ్ పాఠశాల గత 45ఏళ్లుగా ఉన్నత విలువలు కలిగిన విద్యను అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వంగా సాంబశివారెడ్డి తనకు 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించడంతో పాటు క్లాస్ టాపర్లను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సుధాకర్‌రెడ్డి, రవి, భరత్‌రెడ్డి, ఇండస్ ఆస్పత్రి అల్లంపాటి రమేష్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం పద్మజ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ టోర్నీలో 'న్యూ విజన్' క్రీడాకారిణి



పతకాలతో ధరణి

ఖమ్మం స్పోర్ట్స్/ఖమ్మం సహకారనగర్: షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన ఉత్తరప్రదేశ్‌లోని ఘూజియాబాద్‌లో జరిగిన తొలి ఆసియా షూటింగ్ బాల్ పోటీల్లో నగరంలోని న్యూ విజన్ పాఠశాలకు చెందిన క్రీడాకారిణి జె.ధరణి ప్రతిభ చాటింది. ఈ నెల 1,2 తేదీల్లో జరిగిన పోటీలకు బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, యునైటెడ్స్ అరబిక్ ఎమిరేట్ దేశాలు పాల్గొనగా.. తమ పాఠశాల నుంచి పాల్గొనడం పట్ల పాఠశాల చైర్మన్ సీ.హెచ్.జీ.కే. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.డీ.అబాద్, డి.వెంకటరెడ్డి, పీఈటీలు అభినందనలు తెలిపారు.

వ్యవసాయంపై అవగాహన..

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులకు చిన్నతనం నుంచే వ్యవసాయంపై అవగాహన అవసరం అని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు అన్నారు. శనివారం శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సస్యభారత్ అంశంపై క్షేత్ర సందర్శన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల డీజీఎం చేతన్ మాథూర్, ప్రిన్సిపాల్లు శర్మ, నీరజ, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తీర్థాల జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుమ

ఖమ్మంరూరల్: మండలంలోని తీర్థాలలో గల సంగమేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 18న మహాశివ రాత్రి సందర్భంగా జరిగే జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ టి.సుమ తెలిపారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, భక్తులకు వైద్యసేవలు అందించేందుకు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఏసీపీ బస్వారెడ్డి మాట్లాడుతూ.. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ బెల్లం ఉమ, ఎంపీడీఓ అశోక్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాలేజీ అభివృద్ధికి కృషి చేయాలి

నేలకొండపల్లి: డిగ్రీ కాలేజీ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజీ పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించగా.. ఆమె మాట్లాడారు. కాలేజీ నేడు పక్కా భవనాలతో పాటు వేర్వేరు వసతి గృహాలు కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా అనిత, ప్రధాన కార్యదర్శిగా ఎల్లయ్య, కోశాధికారిగా నరేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవరావు, జానకి, రామారావు, బి.నాగేశ్వరరావు, సీహెచ్. శ్రీనివాస్, అనిత, కోటమ్మ, కవిత, కె.శ్రీనివాస్, వెంకట్రాజం, ఎస్.ఎం.రఫీ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నేలకొండపల్లి: తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం బీఆర్ఎస్ నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. శనివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కొమ్మూరి నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి యుగంధర్ శనివారం రాత్రి సర్టిఫికెట్లు అందించారు. బీఆర్ఎస్ నాయకులు సీతారాములు, శ్రీనివాసరావు, లక్ష్మినర్సయ్య, నాగేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, నరేష్, గుండు మహేష్, మీరా సాహెబ్, శంకర్, విజయ్‌బాబు, ముత్తినేని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బచ్చోడును మండల కేంద్రంగా ప్రకటించాలి

తిరుమలాయపాలెం: బచ్చోడును మండలకేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం గ్రామస్తులు గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రతీ చిన్న పనికి కూడా తిరుమలాయపాలెం మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని, ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ పుట్టినరోజు కల్లా మండల కేంద్రాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మిడి హన్మంతరావు, అంగిరేకుల నర్సయ్య, ఎలమంచి, గొర్రెపాటి రమేష్, ఎన్నెబోయిన శ్రీనివాసరావు, వీరస్వామి, బింగి రమేష్, మెట్టు భిక్షం పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఖమ్మంమయూరిసెంటర్: హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పీడీఎస్‌యూ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ.. పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బైపాస్ రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్ మాట్లాడుతూ.. బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, జిల్లాకు జనరల్ యూనివర్శిటీ మంజూరు చేయాలని, జాతీయ నూతన విద్యావిధానాన్ని రాష్ట్రంలో కేసీఆర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు లక్ష్మణ్, గణేష్, శివ, సతీష్, పృథ్వి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

24గంటల ఉచిత విద్యుత్ పచ్చి అబద్ధం



కామేపల్లిలో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కామేపల్లి(కారేపల్లి)/ఖమ్మంరూరల్: 24 గంటల ఉచిత విద్యుత్ అని చేప్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు పచ్చి అబద్ధమని పేర్కొంటూ కామేపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో లింగాల క్రాస్‌రోడ్డులో శనివారం రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదేవిధంగా ఏసీడీ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ శనివారం సీపీఐ ఆధ్వర్యంలో ఖమ్మంరూరల్ మండలం పల్లెగూడెం సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, జెడ్పీటీసీ బాణోతు వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎండీ మౌలానా మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో చేతికందిన పంటలు ఎండిపోతుంటే ఏసీడీ పేరుతో ప్రజల నుంచి అదనపు చార్జీలు వసూళ్లు చేస్తూ రాష్ట్ర ప్రజలపై పెనుభారం మోపడం తగదన్నారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, దేవుండ్ల రామకృష్ణ, వరికొల్లు సైదులు, గుజ్జర్లపూడి రాంబాబు, కిన్నెర నాగయ్య, బాబు, గాడేపల్లి నరసయ్య, కోలా వెంకటేశ్వర్లు, కమటం వీరయ్య, నల్లమోదు వెంకటనరసయ్య, చెరుకుమల్ల బుచ్చయ్య, రాయల విజయ్, అశోక్, శివ తదితరులు పాల్గొనగా.. పల్లెగూడెంలో జరిగిన ధర్నాలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నాయకులు మిడకంటి చినవెంకటరెడ్డి, నర్శిరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, బండి ఉపేందర్, ఏలూరి భాస్కర్, గణపారపు వీరయ్య పాల్గొన్నారు.